# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

"ఏమిటోయ్ సుబ్బూ కదలవా ఐదుంపావు" ఇంటికి వెళ్లిపోతూ 'సీటుకతుక్కుపోయావు ఏంటి సంగతి?' అన్నట్లు చూస్తూ అడిగాడు సుబ్బారావుని ఆనందరావు.

"పెండింగ్" అంటూ మళ్ళీ పనిలో పడినట్లు నటిస్తూ అందరూ వెళ్లిపోయారని రూఢి చేసుకున్నాక బాస్ రూమ్‌లోకి అడుగుపెట్టాడు సుబ్బారావు ఉరఫ్ సుబ్బు పిల్లిలా.లోపలికి తొంగి చూసి బాస్ ఎవరితోనో నవ్వుతూ ఫోనులో మాట్లాడుతుండడం చూసి 'బాసు భలే మూడ్‌లో ఉన్నట్టున్నాడు ఇదే సమయం' అని మనసులో అనుకున్నాడు.

"ఎక్స్యూజ్‌మీ సర్" అన్నాడు తలుపు దగ్గర నిలబడి చాలా పొలైట్‌గా సుబ్బారావు బాసు ఫోను పెట్టేయగానే.

"కమిన్! ఏంటోయ్ సుబ్రావ్! ఐదున్నరైనా ఆఫీసుని పట్టుకుని వేల్రాడుతున్నావివాళ? ఏంటి విషయం?" అడిగాడు అనుమానంగా చూస్తూ బాసు బసవరావు.

"ఆహా ఏం లేదు సార్. త్రీడేస్ సిఎల్ పెడతానుకదా. అందుకని పెండింగ్ వర్కంతా ఫినిష్ చేసుకుందామని" తాపీగా అన్నాడు.

"మంచిదయ్యా. పెండింగ్ ఎప్పుడూ ఉంచు

## మొదటి పెద్ద బేరం

**- మేడేపల్లి రంగవల్లి**



## అసలు విషయం

''ఏవండీ! ఒక పనిమనిషిని పెట్టరూ'' గారంగా అడిగింది భార్య.

''ఎందుకూ? ఇప్పుడేమంత అవసరం. మనిద్దరమే కదా. ఎలాగూ నీవు ఇంట్లోనే ఉంటావు'' ఆశ్చర్యంగా అడిగాడు భర్త.

''కానీ పనితో టీవీ చూడడానికి కుదరడంలేదండీ'' అసలు విషయం చెప్పింది భార్య.

## హెయిర్ స్టయిల్

''నీకింత జడత్వం ఉందని నాకు తెలీదు'' బాధగా అన్నాడు భర్త.

జడత్వాన్ని సరిగా అర్థం చేసుకోలేని భార్య ''మీకు జడ అంటే ఇష్టం లేకుంటే ఏ హెయిర్ స్టయిల్ ఇష్టమో చెప్పండి'' అమాయకంగా జవాబిచ్చింది.

**-యస్.కె.దుర్గ** (క్యాతూరు)

## గృహప్రవేశం

''ఏమిత్రా! నన్ను పిలవకుండానే గృహప్రవేశం చేసేసుకున్నావు?'' అడిగాడు వేణు తన మిత్రుడు శంకర్‌ని.


''అప్పుడు నువ్వు ఊళ్ళోలేవు. లేకపోతే నిన్ను పిలవనా. అయినా నువ్వూ, ఆవూ లేకుండా గృహప్రవేశమేమిత్రా?'' అన్నాడు శంకర్.

## త్రికరణశుద్ధి

''ఏ పని చేసినా త్రికరణశుద్ధిగా చేయవలెను అంటే ఏమిత్రా రామూ!'' అడిగారు మాస్టారు.

''ఏ పని చేసినా ముగ్గురు కరణాల్ని పెట్టుకుని చేస్తే త్రికరణశుద్ధి అగును అని అర్థమండీ'' చెప్పాడు రాము.

**-భమిడిపాటి సోమయాజి** (హైదరాబాద్)




కోకూడదు. ఆ... ఏమన్నావ్ త్రీడేస్ సివెల్లా... ఎవడా శాంక్షన్ చేసే గాడిద?'' అన్నాడు అర్థమైన తరువాత.

"మీరే సార్'' తలొంచుకుని అన్నాడు.

"ఆ...ఏంటీ?'' ఉరిమినట్టు చూసాడు.

"అదే సార్. మిమ్మల్ని అడుగుదామనీ...'' నీళ్ళు నమిలాడు.

"సెలవులు కుదరదయ్యా. అయినా చీటికీ మాటికీ సెలవులకి ఇదేం నీ అత్తిల్లు కాదు'' ససేమిరా అన్నాడు.

"కాదుసార్. లాస్టియర్ మా బామ్మ పోయింది కదండీ. ఆవిడకిప్పుడు సంవత్సరీకాలండి. నేనుండి తీరాలండీ. మీ పుణ్యమాని క్రిందటేడు చూపు దక్కలేదండీ. ఈ ఏడు పిండం కూడా విడవకపోతే మా బామ్మ దయ్యమై పీక్కుతింటుందేమోనండి'' నెమ్మదిగా అన్నాడు.

"పీక్కు తిననీ. పీడా విరగడౌతుంది. నాకేంటటా?'' భీష్మించుక్కూర్చున్నాడు బాసు.

"మీకేనండి మరి. నన్ను పిండం పెట్టడానికి మీరొదలకపోతే మా బామ్మ పీక్కుతినేది నామీది ప్రేమతో మిమ్మల్నేనండీ'' అసలు విషయం చెప్పాడు.

"ఏమిటోయ్ ఇలా ఫిట్టింగు పెట్టావూ'' దారికొస్తూ అన్నాడు.

"మీరంటే ఉన్న అభిమానం, గౌరవం చేతే అడుగుతున్నానండీ. మీరు పదికాలాలు బాగుండాలి కదండి మరి. అందుకే సెలవు కావాలండీ'' వేడికోలుగా అడిగాడు.

"సర్లే. అఘోరించు. ఆ డెస్క్ తాళాలు గోవర్ధనంకిచ్చి తగలడు'' చిరాగ్గా ఒప్పుకున్నాడు.

"థాంక్యూ సార్ థాంక్యూ వెరీమచ్'' చేతులూడబీకేటట్టుగా బాస్‌కి షేకెండిచ్చి ఆఫీసు నుంచి బైటకూడిపడ్డాడు సుబ్బు.

భారీ ఎస్టాబ్లిష్‌మెంటుగల ఆ గవర్నమెంటు ఆఫీసులో పని చేస్తున్న అరడజనుమంది క్కర్లుల్లో మన సుబ్బూ ఒకడు.

బహు బద్ధకస్తుడు. ఎక్కువ పర్మిషన్లు, సెలవులు పెడతాడు.

అడ్వాన్సులెక్కువ వాడ్తాడు. అయితే ఇతనిలో ఉన్న మంచి లక్షణం ఏమిటంటే అందరికీ అడిగినప్పుడు అయిదో పదో చేబదుల్లిస్తాడు. ఆనక జీతాల్నాడు మాత్రం తప్పక వసూల్చేసుకుంటాడు అది వేరే విషయం సుమండీ!

★★★

'లలలూ...లలలూ...లలలు...లలలు...లలలరా' హుషారుగా హమ్ చేస్తూ ఇంట్లోకొచ్చి చెప్పులు వరండాలో విప్పుతూనే "ఏవోయ్ వేణ్ణీళ్ళు రెడీయా?'' కేకేసాడు.

"ఆ రెడీయే. బాత్రూంలోకెళ్లండి'' వంటింట్లోంచే బదులిచ్చింది వనజ.

"ఆ వెళ్తున్నా'' అంటూ చేతిలోని వస్తువులన్నింటినీ బెడ్‌రూమ్‌లో టేబుల్ మీద జాగ్రత్తగా పెట్టి స్నానానికెళ్లాడు సుబ్బూ.

స్నానం చేసి లుంగీ చుట్టుకుని వస్తూ "ఏమోయ్ కాఫీ రెడీయా?'' అన్నాడు.

"ఆ ఇదిగో తెస్తున్నా. ఏమిటండీ ఇంత హడావుడి పడ్తున్నారు? ఈ కాగితాలేంటి, ఆ నల్ల సిరా బుడ్డీ దేనికీ? మీరు బాల్ పెన్ కదా వాడతారూ. ఆఫీసు వర్క్ పెండింగా?'' వరుసగా ప్రశ్నలు కురిపించింది వనజ కాఫీ కప్పు అందిస్తూ.

టేబుల్ ముందు కుర్చీ లాక్కుని కూర్చుని కాఫీ సిప్ చేస్తూ-

"మైడియర్ స్వీట్ వైఫూ... ఈ విషయం ఆనక చెప్తానుగానీ ప్రస్తుతం నేను చాలా సీరియస్‌గా రాసుకోవాలి. నన్ను డిస్టర్బ్ చేయకు. బాబిగాడ్ని ఈ గదిలోకి రానీయకు. ఇదిగో కప్పు'' అని వనజని పంపేసి తలుపేసుకుని కూర్చుని రాయడం మొదలుపెట్టాడు సుబ్బూ.

అలా మూడ్రోజులూ మధ్యమధ్య లేచి పనులు చేసుకుంటూ ఏకబిగిన కూర్చుని ఓ కథ రాసాడు సుబ్బారావు. నాలుగోరోజు ఇంట్లో వాళ్ళకి సస్పెన్స్ క్లియర్ చేస్తూ చెప్పాడీ విషయం సుబ్బారావు.

ఆ రోజు ఉదయమే ఎనిమిదిగంటలకు తన ఏభై పేజీల నవల కాని కథని చాలా కాన్ఫిడెంట్‌గా నలభై రూపాయల పోస్టేజీతో ఓ పత్రికకి పంపాడు సుబ్బూ మహాగర్వంగా.

అసలు సుబ్బారావు కథెందుకు రాయాలనుకున్నాడంటే పర్మిషన్‌లకీ, సెలవులకీ బాసునీ, అడ్వాన్సులకీ హెడ్డాఫీసు వాళ్లని కన్విన్స్ చేసేటప్పుడు వినే స్టాఫు-

"పరిస్థితులను నీకనుకూలంగా భలే మలచుకుని కథలల్లి భలే పడేస్తావోయ్ బాసుల్ని నీ బుట్టలో. ఎందుకైనా మంచిది నువ్వు కథలు వ్రాయవోయ్ మంచి ఫైల్లోకొస్తావు'' అని ఉబ్బేసేవారు అరా పరకా అప్పుకోసం.

ఆ మాటలే అప్పుడప్పుడు ఖాళీ సమయాల్లో గుర్తొస్తుంటే నిజమేనన్పించి కథ రాసే సాహసం చేసాడు ఎట్టకేలకు సుబ్బూ.

పదేళ్ళక్రితం చచ్చిన బామ్మను ఏడాది క్రిందట చచ్చిందని బుకాయించి, పిండం పెట్టాలన్న సెంటిమెంటుని అడ్డం పెట్టుకుని సెలవడిగి కష్టపడి ఆలోచించి, చించి మరీ రాసాడు కథని.

ఇంతకీ మన సుబ్బూ రాసిన కథ వృత్తాంతం ఏమిటంటే-

ఓ అమ్మాయి ఓ అబ్బాయి ప్రేమించుకుంటారు. అమ్మాయికి ముప్పై ఏడేళ్ళు. అబ్బాయికి నలభై ఆరేళ్ళు. వాళ్ళు వాళ్ళ టీనేజ్ నుంచీ ప్రేమించుకుంటూనే వున్నారు. వాళ్ళకున్న సినిమా కష్టాలకి వాళ్ల పెళ్లికి కుదరలేదు. చివరికి అందరినీ ఓ దారికి తెచ్చాక అబ్బాయి అమ్మాయితో అంటాడు

'నీకేమో నలభై వస్తున్నాయి. నాకేమో ఏభై వస్తున్నాయి. ఇప్పుడిక ఏం చేసుకుంటాం పెళ్లి. జీవితాంతం ఇలాగే ప్రేమించుకుంటూనే ఉండిపోదాం ప్రేమికుల్లాగా' అని ఆర్తిగా అడుగుతాడు. దానికా అమ్మాయి తీవ్రంగా స్పందించి తర్వాత సంభాళించుకుని 'నిజమే ముసలాళ్లకి దసరా పండగని అందరూ నవ్విపోతారు. ఇలాగే ఉండిపోదాం' అంటుంది కళ్లనిండా ఆనందభాష్పాలతో. ఆ తర్వాత నుంచీ వాళ్లు ఎదురెదురు ఇళ్లల్లో సింగిల్‌గా వుంటూ రోజూ ఆఫీసుకి వెళ్ళేటప్పుడు టాటాలు చెప్పుకుని, బైట తలుపేసుకుని వెళ్లిపోతే సాయంత్రం ఇంటికొచ్చి 'గుడ్ నైట్'లు చెప్పుకుని ఎవరింటి తలుపులు వాళ్ళు లోపల గడేసుకుని పడుకుంటారు ఆ పాత మధురమైన పాత జ్ఞాపకాలతో.

కథని పోస్ట్ చేసి ఆఫీసుకెళ్లాడు సుబ్బూ.

"మీ బామ్మకి తృప్తిగా పెట్టావా పిండం?" 'లేకపోతే నన్ను పీక్కుతింటుందేమో?' అన్న చిన్న ఫీలింగ్‌తో అడిగాడు బాసు బసవరావు సంతకం పెడ్తున్న సుబ్బూని.

"ఆ పెట్టాను సార్. మీకేవీ ప్రాబ్లెంలేదు. ఏదో సెంటిమెంటల్ ఫూల్‌ని సార్" బ్రతిమాలుతున్న ధోరణిలో అన్నాడు సుబ్బు.

"ఆ సర్లే... పన్పాడు" అన్నాడు 'అట్టే నసక్కు' అన్నట్లు బాసు.

అలా నెల గడిచింది.

కథ ఇంకా తిరిగి రాలేదంటే అచ్చేస్తారని భావించి పొంగిపోసాగాడు సుబ్బూ. జీతాల రోజొచ్చింది.

అందరూ తీసుకున్న చేబదుళ్ళిచ్చేస్తూ మళ్లీ అంతకంత పట్టుకుపోతున్నారు సుబ్బూ దగ్గర్నుంచి.

'ఆ పోన్లే. కథ అచ్చయితే పేజీకి పది చొప్పున కనీసం ఐదొందలన్నా రాకపోతాయా' అనుకుని అడిగిన వాళ్లందరికీ ఆనందంగా మళ్ళీ ఇచ్చేసాడు సుబ్బూ.

జీతంలో మూడొంతులు మాత్రమే ఇంటికి తీసుకెళ్లి వనజకిస్తూ రోజులాగే...

"ఏమోయ్ ఏవైనా ఉత్తరాలొచ్చాయా?" షర్టు గుండీలు విప్పుకుంటూ గర్వంగా అడిగాడు.

"ఆ ఏదో కవరు వచ్చిందండీ ఫ్రమ్ అడ్రస్ ఏదో పత్రికది వుంది" అంటూ కవరందించింది వనజ.

లోపల్లోపల పొంగిపోతూ దాదాపు లాక్కుని కవరు చించి చదివి కళ్ళు తేలేసాడు సుబ్బారావు.

"ఏమైందండీ? ఏంటా ఉత్తరం?" అని వనజ ఆ కాగితం లాక్కుని చదివి అవాక్కైంది.

ఆ కవరు సారాంశం ఇదీ-

మిస్టర్ సుబ్బారావు ఉరఫ్ సుబ్బూ...

మీ యాభై పేజీల కథ చదివిన మా ఛీఫ్ ఎడిటర్ పదిరోజులనుంచీ అన్నం పానం మాని మంచానపడ్డారు. పరామర్శకి ఇంటికెళ్లి పలకరించబోతే 'నా తమ్ముడు పదో క్లాసు తప్పాడు, చెల్లి ఎదురింటి డ్రైవర్‌తో లేచిపోయింది, అమ్మ నడుం విరిగి మంచంలో తీసుకుంటోంది. అన్న నక్సలైట్లలో కలిశాడు. అక్క మూడ్నెల్లకే వైధవ్యంతో తిరిగొచ్చింది.


నాన్న తప్ప తాగి రోడ్డున పడ్డాడు' అన్న మాటలు తప్ప ఏవీ మాట్లాడడంలేదు. తన వృత్తి ధర్మంలో ఎన్నో అవార్డులొచ్చిన అతను మీ కథ చదివిన దగ్గర్నుంచే అలా తయారయ్యాడు. సైకియాట్రిస్ట్‌కు చూపితే గాలి మార్పు కావాలన్నారు. అందుకే ఊటీ పంపుతున్నాం. మొత్తం ఖర్చు పందొమ్మిదివేల రెండువందల ఏభై రూపాయలవుతుంది.

కనుక ఓ ఇరవై వేలు పత్రిక పేర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బంజారా హిల్స్ బ్రాంచీ మీద డిడి తీసి పంపండి. మీరు డబ్బు పంపేవరకూ మీ కథను మా వద్దనే హామీగా ఉంచుకుంటాం.

డిడి వచ్చిన వెంటనే మీ కథ మీకు పంపగలం. డబ్బు పంపకుంటే ఈ కథను వినియోగదారుల ఫోరంలో పెడ్తాము. అప్పుడు మీరు లక్షలు చెల్లించాల్సి వుంటుంది.

ఇట్లు
మీ అభిమాన
పత్రిక

★



## ఆనంద పారవశ్యం

'దేవుడు దిగివస్తే...కాలం కలిసొస్తే' ఇంకేముంది? మనం అనుకున్నది, కోరుకున్నది వెంటనే సిద్ధిస్తుంది. అందివచ్చిన అవకాశాల్ని వినియోగించుకుంటే ఇమేజ్ కూడా దానంతట అదే పెరుగుతుంది. ఇప్పుడు సొట్టబుగ్గల ప్రీతీజింతాకి కాలం కలిసొచ్చినట్టుంది. రాకేష్ రోషన్ సినిమా 'కోయి మిల్‌గయా'లో అద్భుత నటనని ప్రదర్శించి సినీ విమర్శకుల ప్రశంసలందుకున్న ప్రీతీ ఇప్పుడు నికిల్ అద్వానీ చిత్రం 'కల్‌హో నాహో'లో అదే తరహా నటనతో ఆకట్టుకుంది. నిజానికీ పాత్ర చేయాల్సింది కరీనా కపూర్ అయితే చివరి నిముషంలో ఆమె చిత్రంలో నటించడానికి ఒప్పుకోకపోవడంతో బంతి వచ్చి ప్రీతీ కోర్టులో పడింది. ఏదో ఒకటంటూ ఈ చిత్రంలో నటించిన ప్రీతీ మంచి సినిమాలో నటించిన అనుభూతి కలిగిందంటూ ఆనంద పారవశ్యంతో చెబుతోంది.

